## జనగణనతో పాటు బిసి కుల గణన చేపట్టాలి




వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 30 జూన్, 2025 | పేజీలు : 06


# ఆషాఢమాసం.. బోనాల సంబరం

శాకంబరీ దేవి రూపంలో దర్శనమిచ్చిన ఏడుపాయల వనదుర్గమ్మ
ఏడుపాయల వనంలో కిక్కిరిసిన భక్తజనం
మంజీరా నదీ పాయలో భక్తుల పుణ్యస్నానాలు
వనదుర్గమ్మ దర్శనానికి బారులు
డప్పు చప్పుళ్ళు, మేళ తాళాలతో బోనాలు, ఒడి బియ్యం సమర్పణ



వివరాలు మెయిన్‌లో...





### ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి

# అందరి సహకారం అవసరం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** అన్ని వసతులున్న ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడానికి అందరి సహకారం అవసరమని ఎంఈఓ మాధవ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఇటిక్యాల ఉన్నత పాఠశాల 198687 విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్ని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు ప్రభుత్వం సమకూర్చినప్పటీకి చాలా మంది తల్లిదండ్రులు కార్పొరేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారని అన్నారు. అయినప్పటికి విద్యార్థులకు అక్కడి పాఠశాలలో నాణ్యమైన విద్య లభించటంలేదని తెలిపారు. గతంలో మాదిరిగా సమాజంలోని అన్ని వర్గాల వారు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తే ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఆధునిక సాంకేతికతతో కూడిన సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ బడుల్లో ఉన్నతమైన విద్యా అందే అవకాశం ఉందని అన్నారు. పూర్వ విద్యార్థులు తమ పాఠశాలల అభివృద్ధికి తోడ్పటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డితో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బురుజు మైసమ్మ బోనాలు



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** సిద్దిపేట పట్టణంలోని స్థానిక బురుజులో వెలసిన శ్రీశ్రీశ్రీ బురుజు మైసమ్మ తల్లి ఆషాడమాస బోనాల పండుగను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బురుజు మైసమ్మ తల్లి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక కాలనీ ప్రజలు ఆలయానికి పెద్ద ఎత్తున తరలి వచ్చి మహిళలు, చిన్నారులు బోనమెత్తి భక్తి శ్రద్దలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దీప్తి నాగరాజుతో పాటు పలువురు కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ చైర్మెన్ కడవెర్గు రాజనర్సు, కెవిఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కల్వకుంట్ల వంశీధర్ రావు అమ్మవారిని దర్శించుకుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు, ఆవు మృతి

ప్రజాపక్షం/వెంకటాపూర్ : మండలంలోని మల్లయ్యపల్లి కేశపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర్లు పల్లికి చెందిన కన్నం సారయ్య అనే రైతుకు చెందిన రూ.70 వేలు విలువగల దుక్కిటెద్దు, కేశపూర్ గ్రామానికి చెందిన కులగురి సామి రావుకు చెందిన ఆవు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. బాధిత రైతులు పూర్తి కథనం ప్రకారం.. ఆదివారం ఉదయం ఎద్దులను మేతకు విడిసిపెట్టినట్లుగా వారు తెలిపారు. మేత మేస్తున్న ఎద్దు పొలాల్లో ఉన్న ట్రాన్స్ పార్మర్ సపోర్ట్ వైర్ కి విద్యుత్ షాక్ రావడంతో ఎద్దు, ఆవు అక్కడికక్కడే మృతి చెందినట్లుగా తెలిపారు.దీంతో ఆయా గ్రామాలకు చెందిన రైతులు కన్నీరుమున్నీరైయ్యారు. ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు తమను ఆర్థికంగా ఆదుకోవాలని వారు వేడుకున్నారు.

## వెంకటాపూర్ మండలంలో..

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: విద్యుత్‌షాక్‌తో ఆవు మృతి చెందిన సంఘటన వెంకటాపూర్ మండలం కేశవాపూర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కేశవాపూర్ గ్రామానికి చెందిన కొలుగూరి స్వామివారుకు చెందిన ఆవు రోజు వారి లాగే మేతకు వెళ్ళిన క్రమంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలన కరెంట్ తీగలు తెగి కింద పడడంతో విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి చెందడంతో రైతు ఆవేదన చెందారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



ప్రజాపక్షం/పర్వతగిరి: మండల కేంద్రంలోని సందెల ఎంకమ్మ మృతిచెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు జిల్లా సభ్యుడు చింతపట్ల సోమేశ్వర్‌రావు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ వార్డుసభ్యులు కంటెం ఏకాంతం, నాగుల బాబు, గ్రామాధ్యక్షుడు మేర్గు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీకాంత్, చిదురాల వేణుగోపాల్, సముద్రాల మల్లికార్జున, యూత్ నాయకుడు చిన్నపెల్లి అజయ్ పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ లూనావత్ కమల దంపతుల కుమారుడు లూనావత్ సతీష్ బైక్ ప్రమాదంలో గాయపడి ఇంట్లో ఉండగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం వారికి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట మాజీ కార్పోరేటర్ జోరిక రమేశ్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ కోఆప్షన్ షబ్బీర్,మాజీ సర్పంచ్ గణేష్ తదితరులు ఉన్నారు.

# ప్రగతిపథంలో అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్






### బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌కుమార్‌రావు

### ఘనంగా బ్యాంకు 29వ వార్షిక మహా జనసభ

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిన వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నదని వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ కుమార్ రావు అన్నారు. వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు 29వ వార్షిక మహా జనసభ ఆదివారం వరంగల్ నగరంలోని దేశాయిపేట రోడ్‌లోని కేఆర్ గార్డెన్‌లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌కుమార్‌రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. తమ బ్యాంకు స్థాపించిన నాటి నుండి ఇప్పటి వరకు పది శాఖలతో విరివిగా బ్యాంకింగ్ సేవలు అందిస్తూ ఖాతాదారుల మన్ననలు పొందుతున్నదన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో 14.24 శాతం వృద్ధితో బ్యాంకు డిపాజిట్లు రూ.219.20 కోట్లకు చేరాయని, రుణాల మంజూరులో 13.20 శాతం వృద్ధితో రూ. 154.13 కోట్లకు చేరి మొత్తము బిజినెస్ రూ. 373. 43 కోట్లకు చేరుకున్నదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరములో స్థూల లాభం రూ. 3.03 కోట్లు కాగా అందులో రూ. 60.90 లక్షల ఆదాయపు పన్ను చెల్లించగా నికరలాభం రూ. 2.22 కోట్లు ఆర్జించిందని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరములో బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 2.17 శాతం, నిరర్థక ఆస్తులు 0.791 శాతం మాత్రమే ఉన్నాయని తెలుపటకు సంతోషిస్తున్నామన్నారు. డిపాజిట్ దారులకు రిజర్వు బ్యాంకు నిబంధనల మేరకు డిఐసిజిసి ద్వారా రూ. 5 లక్షల వరకు ఇన్సురెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరములో నూతనంగా 4 శాఖలను ప్రారంభించినామని తెలుపుటకు సంతోషిస్తున్నాము అవి గోపాల పూర్, మహబూబాబుద్, జనగాం, వడ్డేపల్లిలో ఏర్పాటు చేశామన్నారు. ఈ మహా జన సభలో బ్యాంకు వైస్ చైర్మన్ తోట జగన్నాథం, డైరెక్టర్లు వేణుగోపాల్ ముందాడ, కూరపాటి చంద్రమౌళి, తోట సంపత్ కుమార్, ఒడితల పవన్ కుమార్, బొమ్మినేని పాపి రెడ్డి, పొన్న హరినాథ్, పోలేపాక రవికుమార్, బండారి భార్గవి, మంద స్వప్న, నామినేట్ డైరెక్టర్లు అప్పరాజు రాజేంద్రకుమార్, బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎం.సత్యనారాయణ రావు, వరంగల్ డిసిఓ కోదండ రాములు, హన్మకొండ డిసిఓ సంజీవ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అన్నమనేని జగన్మోహన్ రావు, సేల్స్ ఆఫీసర్ కె రవీందర్, బ్యాంకు అధికారి రవ్వ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులు, ఉపాధి కూలీలకు రైతు భరోసా ఇవ్వాలి

### బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: ప్రజాపాలన పేరుతో కౌలు రైతులను, భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలను ఆదుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆరోపించారు. గత ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన ఇందిరమ్మ రైతు భరోసా పేరిట కౌలు రైతులకు రూ.15వేలు, భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు రూ.12వేలు ఏడాదికి రైతు భరోసా ఇస్తామని ప్రకటించి ఇప్పుడు చేతులు దులుపుకున్నారని తెలిపారు. అదేవిధంగా గతం పంటకు గాను రైతులకు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని, రైతులను అన్ని విధాలా నష్టం చేస్తుందని ఆయన తెలిపారు. రైతు కూలీలు, భూమి లేని రైతులకు రైతు భీమా పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

## పనిపట్ల నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన వ్యక్తి సాంబయ్య

### ఎల్కతుర్తి ఎంఇఒ సత్యనారాయణ



ప్రజాపక్షం/హసన్‌పర్తి : ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన మొదటి రోజుననే ఆ ఉద్యోగికి విరమణ ఎప్పుడో రాసిపెట్టి ఉంటుందని,ఉద్యోగ విరమణ ప్రభుత్వ ఉద్యోగంలో భాగమేనని ఎల్కతుర్తి ఎంఈఓ సత్యనారాయణ అన్నారు. భావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేటర్ గా 40 ఏళ్ల పాటు విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ పొందిన ఎలుక రాజు సాంబయ్య ను ఎల్కతుర్తి ఎంఈఓ సత్యనారాయణ, దామర ఎస్సీ కాలనీ జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎర్ర తిరుపతి, జెడ్ పిహెచ్‌ఎస్ బావూపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్ నాయక్, జెడ్ పి హెచ్‌ఎస్ దామెర ప్రధానోపాధ్యాయులు వెంకట రమణా రెడ్డి పిఇటి సుధాకర్ పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య సేవలను, ఆయన మంచితనాన్ని, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో కలిసిపోయిన జ్ఞాపకాలను గుర్తుచేసుకొని కొనియాడారు. సాంబయ్య లాంటి ఆఫీస్ సబార్డినేటర్ ఏ పాఠశాలలో చూడలేరని వారు తెలిపారు. పనిపట్ల నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన ఉద్యోగులు చాలా తక్కువ మంది ఉంటారని అందులో సాంబయ్య ముందు వరుసలో ఉంటారని ఎల్కతుర్తి ఎంఈఓ సత్యనారాయణ అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థులు, సాంబయ్య బంధువులు పెద్ద ఎత్తున పూలమాలు, శాలువాలతో సత్కరించుకున్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన గ్రామ పంచాయితి సఫాయి కార్మికుడు అనపర్తి యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ దాతల సహకారంతో చేయూతనందించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ట్రస్ట్ తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని బియ్యం, కూరగాయలు, నిత్యాసరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ శ్రీకాంత్, ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమార స్వామి, ట్రస్ట్ ప్రతినిధులు పిట్టల శ్రీనివాస్, గోనె అనిల్, మృతుని కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్‌ఘనపూర్ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా రవీందర్

ప్రజాపక్షం/జఫర్‌గడ్: స్టేషన్‌ఘనపూర్ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షునిగా మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన ఆకుల రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, ఎన్నికల అధికారి మాదంశెట్టి వరూధిని తెలిపారు. మండల యూత్ అధ్యక్షులుగా పామునూరు గ్రామానికి చెందిన పాలకుర్తి విజయ్‌ను, గ్రామశాఖ అధ్యక్షునిగా నూక సందీప్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల పర్యవేక్షకులు బక్షపతి, సభ్యులు అనూజ, రవీందర్, సంతోష్‌కుమార్, కృష్ణమూర్తి, గందె సోమన్న, బోనగిరి శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గన్ను నర్సింహులు, పూర్వ వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు రాజేశ్వర్‌రావు,ఆంజనేయులు, మండల అధ్యక్షుడు వెంకట రామ నర్సయ్య పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ పథకాలు

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఆదివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఎనుమాముల ఇందిరమ్మ కాలనీ ఫేస్1 (ముసలమ్మ కుంట)లో 40 లక్షల రూపాయల సాధారణ నిధులతో అంతర్గత రోడ్లు డ్రైనేజీ నిర్మాణాల కోసం ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. తొలుత కాలనీకి విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజును స్థానిక నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ నిర్ణీత సమయంలో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు.ప్రతి డివిజన్ అభివృద్ధికి నాడు ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ వస్తున్నానని, ప్రజల సహకారంతో రానున్న రోజుల్లో స్థానిక నాయకుల పర్యవేక్షణలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో గత పదేళ్లుగా జరగని అభివృద్ధి పనులను తాము వేగంగా పూర్తిచేస్తున్నామని రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, మౌలిక వసతులు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టితో ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామనీ అన్నారు. స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు గొలుసుల సంతోష్, బండ్ల సురేందర్, కుంభం కుమార స్వామి, సందీప్ చారి, ఉరుగొండ రామకృష్ణ, మహిళా అధ్యక్షురాలు ఠాగూర్ సంధ్యారాణి, తాటి సమ్మక్క కుంభం స్వరూప, క్యాతం లక్ష్మీ , స్వరూప, స్వప్న, మానస, నూతి ఉమ,షానీ, డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నాలుగు లేబర్‌కోడ్‌లతోనే కార్మికులకు నష్టాలెక్కువ..

## సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్



**ప్రజాపక్షం/మంగపేట :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా రత్నం రాజేందర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో చిన్నా అధ్యక్షతన జరిగిన సీఐటీయూ మండల జనరల్ బాడీ సమావేశం లో రాజేందర్ మాట్లాడుతూ, కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని ఈ లేబర్ కోడులు కార్మికులకు నష్టం చేకూర్చే పద్ధతిలో తీసుకువచ్చిందని వీటి వలన కార్మికులను ఉన్న హక్కులను హరించి వేస్తుందని, కార్మికులు సంఘటితం అయ్యేందుకు సంఘాన్ని ఏర్పరచుకునేందుకు వీలు లేకుండా చేసిందని కనీస వేతనాల చట్టాన్ని కూడా సవరణ చేసిందని కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ లాంటి సౌకర్యాలు కూడా లేకుండా చేస్తుందని, ఈ నాలుగు లేబర్ కోడ్ ల వలన కార్మికులు నష్టపోతున్నారని వారు అన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో సమ్మె జరుగుతుందని ఈ సమ్మెలో మంగపేట మండలంలో ఉన్న ఆశా, అంగన్వాడీ స్కీం వర్కర్లు, గ్రామ పంచాయతీ వర్కర్లు ,సంఘటిత అసంఘటిత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రావ్య, నరసమ్మ, రాంబాయి రాణి, విజయలక్ష్మి, రజిత, శోభ, స్వరూప, పద్మ, సమ్మక్క పాల్గొన్నారు.

# జైభీమ్ యూత్ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం /వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని ఎస్‌సి(మాదిగ)కుల సంఘం యూత్ సభ్యుల ఎన్నికను ఆదివారం ఎన్నుకోగా యూత్ అధ్యక్షుడుగా కొయ్యడ జీవన్‌కుమార్,ఉపఅధ్యక్షుడుగా మారపాక ధనుంజయ్,ప్రధానకార్యదర్శిగా బొల్లం ప్రభాకర్,కోశాధికారిగా మోతే రాజు,కార్యదర్శి జిల్లెల్ల శ్యామ్‌కుమార్,సలహాకమిటిసభ్యులు జోగు ప్రసాద్,గడ్డమీది సంపత్, గూడూరి శ్రీనివాస్, కొయ్యడ అశోక్,కొయ్యడ భాస్కర్ తదితరులు ఎన్నిక కావడం జరిగింది.

# మీడియాపై దాడి కేసులో నిందితులను పట్టుకోండి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** హైధరాబాద్‌లోని మహా న్యూస్ హెడ్ ఆఫీస్‌పై బీఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని ప్రజాస్వామ్యంపై దాడిగానే పరిగణించాలని టీడీపీ నాయకులు ఖండించారు. ఆదివారం టీడీపీ మండల కమిటి నాయకులు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా వినిపించే మీడియాపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగానే పరిగణించాలన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమండ్ చేశారు. మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకన్న, రమేష్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎల్లయ్య, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఉపేందర్, రాంరెడ్డి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఈ ఖరీఫ్ సీజన్లో ఇంత వరకు వర్షాలు పడకపోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. దీంతో వర్షాలు సమృద్ధిగా కురవాలని చిన్నారులు ఇంటింటికి తిరుగుతూ కప్పతల్లి ఆట ఆడి పూజలు నిర్వహించారు. మండలంలోని వడ్డేగూడెంలో చిన్నారులు, మహిళలు కలిసి పాటలు పాడుతూ ఇంటింటికి తిరుగుతూ కప్పతల్లిపై నీళ్లుపోసి పూజలు నిర్వహించారు. ఇప్పటికైనా వరుణదేవుడు కరుణించాలని వారు వేడుకున్నారు.

# అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ఓడించాలి



**ప్రజాపక్షం/రాయపర్తి:** అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజిడి గజేందర్‌రెడ్డి, యువజన నాయకులు ఐత ప్రవీణ్, రాకేష్, మైలారం గ్రామానికి చెందిన మండల మాజీ ఎంపీపీ గుగులోతు విజయ కాంగ్రెస్‌ని వీడి మాజీ మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై తీవ్ర అసంతృప్తితో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారన్నారు. అబద్దాలతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలన్నారు. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నర్సింహనాయక్, మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రంగుకుమార్‌గౌడ్, నాయకులు మదు, సురేందర్ రాథోడ్, రంగారెడ్డి, సంతోష్‌గౌడ్, మధుకర్‌రెడ్డి, భాస్కర్, పెద్దాపురం, చందు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అలరిస్తున్న భద్రకాళీ శాఖాంబరి మహోత్సవములు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు నాల్గవ రోజుకు చేరుకున్నాయి ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమైన నిత్యాహ్నికం, క్షీరాన్న నివేదన నీరాజన మంత్ర పుష్పములతో ముగిసింది. ఆలయ ప్రధానార్ధకులు శ్రీ భద్రకాళి శేషు శాకంభరి ఉత్సవ నిర్వహణలోని నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా అమ్మవారి దశ మహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి మరియు షోడశీ క్రమాని అనుసరించి ఉదయం కురుకుల్ల గా మరియు సాయంకాలం భేరుండా గాను అమ్మవారిని అలంకరించి నవరాత్ర విశేష పూజలు నిర్వహించారు. కురుకుల్లా మాత కాటుకలాంటి నల్లని చీకటి వర్ణముతో నుండి సముద్రమునందు మణిమయమైన నౌకాయానము అతిశీఘ్రముగా జరుపుచూ ప్రారబ్ధవశమున సంసార సాగరమునందు కొట్టుమిట్టాడుతున్న జీవులను తన నౌకయందు ఎక్కించుకొని దరిచేర్చును. భేరుండా మాత భక్తుల పాపములను శమింపజేయునని ఆలయ ప్రధానార్ధకులు బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు ఆదివారం కూడా కావడంతో దేవస్థానమునకు అమ్మవారి దర్శనమునకు భక్తులు పోటెత్తారు. ఆలయ ధర్మకర్తలు శ్రీ బింగి సతీష్, శ్రీమతి గాండ్ల స్రవంతి, శ్రీ జారతి వెంకటేశ్వర్లు, చైర్మన్ డా. శివసుబ్రహ్మణ్యమ్ మరియు ఈఓ శ్రీమతి శేషుభారతి గారలు భక్తులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ రోజు ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ మిట్టపల్లి వెంకటేష్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రెటరీ శ్రీ తోట పవన్ తదితరులున్నారు. అనంతరం వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి గజానన్ దంపతులు తదితరులున్నారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఖాతాలలో జమ చేయాలి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ మట్వాడ యూనిట్ సర్వసభ్య సమావేశం కె కృష్ణ కుమార్ అధ్యక్షతన ఆదివారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వరంగల్ లో జరిగినది. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ మార్చి 2024 నుండి రిటైర్ అయిన పెన్షనర్లకు నేటి వరకు పెన్షనరీ బెనిఫిట్స్ జమ చేయక పోవడం వలన తీవ్ర ఆందోళనకు గురై హఠాత్ మరణాలు సంభవించడం జరుగుతున్నదని, దీనికి ఇటీవల నెల్లికుదురు మండలంలోఅశువులు బాసిన సోమిరెడ్డి మరణమే నిదర్శనమన్నారు. పెన్షనర్ బెనిఫిట్స్ అందరికీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో 2025 2028 సం॥ నకు గాను యూనిట్ ఎన్నికలను ఎన్నికల అధికారి తుమ్మ వీరయ్య, పరిశీలకులు గునిగంటి సాంబయ్య నిర్వహించగా దిగువ పేర్కొన్న వారు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.అధ్యక్షులు కె.కృష్ణ కుమార్, ప్రధాన కార్యదర్శి పులి ప్రభాకర్, ఉపాధ్యక్షులు బి.వెంకట నారాయణ, జి.దశరథం, ఆర్థిక కార్యదర్శి: యస్ కుమార స్వామి, జాయింట్ కార్యదర్శులు టి.శ్రీనివాస్, ఎ.మొండయ్య, జి.సారయ్య, సలహాదారు: బొమ్మ రఘుపతి, ఏకగ్రీవంగా ఎన్నికైన యూనిట్ కమిటీ సభ్యులను రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్, వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు తుమ్మ వీరయ్య,అధ్యక్షులు కర్రు సుధీర్ బాబు,ప్రధాన కార్యదర్శి యన్ సదానందం, జిల్లా కమిటీ సభ్యులు కె.కుమార స్వామి, ఆడేపు భిక్షపతి అభినందిస్తూ మాట్లాడారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ భైరి ప్రభాకర్ నూతనంగా ఎన్నికైన కమిటీనీ అభినందించారు.

# సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం



**ప్రజాపక్షం/నెక్కొండ:** నిరుపేదల సొంత ఇంటి కల రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభు త్వంలోని సాధ్యమవుతునదని, వరంగల్ జిల్లా నెక్కొం డ మండలంలోని రా మలింగేశ్వర ఆలయ వీధిలో ఆదివారం ఇందిరమ్మ నూతన గృహ నిర్మాణానికి భూమి పూజ చేసిన సందర్భంగా టిపిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కీ అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట న్యాయస్థాన ఏజిపి బండి శివకుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు రామారావు శిరీష, గంధం కవిత, పార్టీ ముఖ్య నేతలు కొల్లి వెంకటసుబ్బారెడ్డి, ప్రసన్న చెన్నకేశవులు ఈదునూరి సాయి కృష్ణ, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# గుండెబోయిన కొమరయ్య మృతి ఉద్యమాలకు తీరనిలోటు

**ప్రజాపక్షం /నర్సంపేట :** గుండెబోయిన కొమరయ్య మృతి బిఆర్ఎస్ పార్టీకి, కార్మిక ఉద్యమాలకు తీరని లోటుని మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. పెద్ది మాట్లాడుతూ కార్మిక నాయకుడిగా పనిచేసిన గుండెబోయిన కొమరయ్య, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు కెసిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు టిఆర్ఎస్ పార్టీలో చేరి తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం లో క్రియాశీలకంగా పాల్గొని అనేక పోరాటాలు చేశారన్నారు. తెరాస పార్టీ నుంచి ప్రజా ప్రతినిధిగా ఎంపిటిసి గా సేవలందించారని, హమాలి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన అనేక ఉద్యమాలు వరంగల్ జిల్లా ప్రాంతంలో నడిపి అన్ని రంగాల కార్మికులను ఐక్యం చేసి హమాలి రంగంలో రాష్ట్ర నాయకునిగా ఎదిగి ఎంతోమంది కార్మిక నాయకులకు ఆదర్శంగా నిలిచిన గుండెబోయిన కొమరయ్య భౌతికంగా లేకపోవడం పార్టీకి, కార్మిక వర్గానికి తీరని లోటు అని వ్యాఖ్యానించారు.



# రాజశేఖర్ ఆత్మహత్య బాధాకరం...

## రూ.లక్ష సాయం అందజేసిన బిఆర్ఎస్ నేతలు

**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** సిర్పూర్ నియోజకవర్గంలోని అగర్‌గూడ గ్రామానికి చెందిన తుమ్మిడ రాజశేఖర్ నాలుగు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు స్పందించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజశేఖర్ కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ, యువత ఆత్మహత్యలు చేసుకోవడం గుండెను కలచివేసే విషయం. రాజశేఖర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం. ఇప్పటివరకు ఇచ్చిన హామీ మేరకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నాం. రాజశేఖర్ మరణానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెందుగురే శ్యామ్‌రావు, యూత్ ప్రెసిడెంట్ కాశీపాక రాజు, బిట్టు శ్రీను, మాజీ కౌన్సిలర్ మినజ్, శోభన్, షకీర్, దందేరా మల్లేష్ తదితర బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజశేఖర్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కోనప్ప ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం / పెంచికల్ పేట :** పెంచికల్ పేట మండలంలోని అగర్ గూడ గ్రామానికి చెందిన తుమ్మిడే రాజశేఖర్ గతంలో యజమాని రాచకొండ కృష్ణ వేధింపులు తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంచిర్యాలలో చికిత్స పొందుతూ మరణించిన ఈ సంఘటన నేపథ్యంలో, బాధితుడి కుటుంబాన్ని ఆదివారం సిర్పూర్ మాజీ ఎంఎల్‌ఎ కోనేరు కోనప్ప తరపున మాజీ జెడ్‌పి చైర్మన్ కోనేరు కృష్ణరావు, కోనేరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోనేరు వంశీ పరామర్శించారు. ఈ సందర్భంగా కోనప్ప తరపున రూ.1 లక్షను, అలాగే ఆయన అభిమానులు, దాతల సహకారంతో సమకూరిన రూ.2,75,000లతో కలిపి మొత్తం రూ. 3,75,000లను బాధిత కుటుంబానికి స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఆర్థిక సహాయం అందజేస్తూ వారు కుటుంబానికి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంలో రాజశేఖర్ తల్లి మాట్లాడుతూ, నాకు కడుపుకోత మిగిల్చిన రాచకొండ కృష్ణ భార్యను వెంటనే అరెస్ట్ చేయాలి. లేకపోతే సోమవారం పెద్దఎత్తున ఉద్యమానికి దిగుతాం అంటూ వేదన వ్యక్తం చేశారు. యువకుడి చిత్ర పటానికి అశ్రునయనాలతో నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర స్వేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ్, మాజి కోఆప్షన్ సభ్యులు సుదాకర్, సాజిద్, మండల నాయకులు చౌదరి, తిరుపతి, నాగ్, నూరి శ్రీనివాస్, కోనేరు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు సమ్మేళనం

## విహన్ సొసైటీ సేవా సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయం : ఎమ్మెల్యే ధన్‌పాల్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** విహన్ సొసైటీ సేవ సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం నగరంలోని పద్మనగర్ కోటగల్లీలోని వివేకానంద విద్యాలయం ఉన్నత పాఠశాలలో 199798 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంతో విహన్ సొసైటీ సేవ సంస్థను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణచే స్థాపించి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నగరంలోని డీఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడిన విద్యార్థులంతా సమావేశమై ఆనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా సొసైటీ నిర్వహించే కార్యకర్తలు, మిత్రులు సేవ కార్యక్రమాలు చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకుని రోజంతా సంతోషంగా గడిపారు.

# కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసిన మేడపాటి



**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను బోధన్ బిజెపి నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, అడ్లూరి శ్రీనివాస్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన పసుపు బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ఘనంగా స్వాగతం పలికారు.

# మోర్తాడ్ లో వరినాట్లు వేసేందుకు సిద్ధమవుతున్న రైతులు



**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో రైతులు పొలాలను దుక్కుతున్న నారు పోసి నీరు పట్టి పొలాన్ని దమ్ము చక్రాలతో దమ్ము చేసి నారువేయటానికి భూమిని సిద్ధం చేసి ఉంచారు. మోర్తాడ్ ముసలమ్మ చెరువులో సాగునీరు లేనప్పటికీ కూడా రైతులు నారు పోసి పొలాలను నాట్లకు సిద్దం చేశారు. నాటు వేయడానికి నారు సిద్ధమవుతుందని స్థానిక రైతులు తెలిపారు. త్వరలోనే పొలాల్లో నాట్లు వేస్తామని రైతుల ఇక్కడ కూలీల కొరత వల్ల బీహార్, మహారాష్ట్ర వాళ్లు ఇక్కడికి వచ్చి నాటు వేస్తారు. కొందరు రైతులు నాటు వేసే బిహారి కూలీల వద్ద వరి నాట్లు వేయించుకోవడానికి సిద్ధమవుతున్నారని స్థానిక రైతులు తెలిపారు.

# భీమ్‌గల్‌కు కోర్టు మంజూరు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** భీమ్‌గల మండల ప్రజలు చిరకాల కోరిక అయిన కోర్టును ఎట్టకేలకు హెకోర్టు మంజూరు చేసింది.జూనియర్ సివిల్ జడ్జ్ కమ్ జూడిషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టును మంజూరు చెసినట్లు సర్వసమాజ్ కమిటి అధ్యక్షుడు నీతం రవి తెలిపారు.కోర్టు మంజూరు కావడం పట్ల మండల ప్రజలకే కాకుండా చుట్టు పక్కల మండలాల ప్రజలకు కూడా సౌకర్యవంతంగా మారనుందన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## సిఐ సత్యనారాయణ, ఎస్ఐ మధుకర్



**ప్రజాపక్షం / కేరమేరి :** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవగాహనతోనే మోసాల నుండి దూరంగా ఉండాలని కాగజ్ నగర్ డివిజన్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐ మధుకర్ సూచించారు. జూన్ 29న కేరమేరి మండలంలోని గ్యాగం గ్రామంలో పోలీస్ శాఖ నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, బ్యాంకు ఖాతా, ఎటిఎం పిన్, ఓటిపి వంటి వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు చెప్పకూడదు. ఆశ చూపిస్తూ వచ్చే ఫోన్ కాల్స్, లింకులపై స్పందించరాదు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 100 నంబర్‌కు కాల్ చేయాలి అని స్పష్టం చేశారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దు. పోలీసులకు బ్యాంకు వివరాలు చెప్పాల్సిన అవసరం ఉండదు. గుర్తు తెలియని నంబర్ల నుంచి విసిగించే కాల్స్ వస్తే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. అనంతరం ఎస్ఐ మధుకర్ మాట్లాడుతూ, మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యా, ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయి. గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా ప్రభుత్వ పథకాలు రద్దయ్యే ప్రమాదం ఉంటుంది. డ్రగ్స్ సరఫరా చేసేవారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఐపిఎల్ బెట్టింగ్‌లు, ఆన్‌లైన్ గేమ్స్ ద్వారా యువత వేల నుంచి లక్షల రూపాయల వరకు నష్టపోతున్నారు. నగరాలతో పాటు పల్లెల్లోకూ ఈ విష సంస్కృతి విస్తరిస్తోంది. కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రప్రస్థ టౌన్‌షిప్ వెంచర్‌పై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

## అడ్డగోలు ఆరోపణలు చేస్తే బెదిరేది లేదు.. యజమాని గట్టు శ్రీనివాస్




**ప్రజాపక్షం / ఆర్మూర్ :** మునిసిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ శివారులోగల సర్వే నెంబరు 294/1/ఆ, 294/2/ఆ, 294/3/ఆ లలో మూడు ఎకరాల 28 గుంటల స్థలంలో అన్ని అనుమతులు తీసుకొని ఇంద్రప్రస్త టౌన్ షిప్ అనే పేరుతో వెంచర్ వేసినట్టు యజమాని గట్టు శ్రీనివాస్ ఆ వెంచర్లో ఆదివారం మీడియాతో మాట్లాడారు. తాను ఎవరిని మోసగించలేనని అనవసరంగా తన వెంచర్‌పై తనపై అబద్ధపు, అసత్య అవాస్తవాలను అంటగడుతున్నారని ఖండించారు. ఇంద్రప్రస్త వెంచర్‌లో తాను దాదాపుగా 60 ప్లాట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ప్లాట్లు అమ్మకాలు జరిగాయని తెలిపారు. తన మిత్రుడు క్లాస్‌మేట్ అయిన మ్యాక నవీన్, అనే వ్యక్తికి ఎటువంటి లాభాపేక్షించకుండా, ఇంకో మిత్రుడు మధ్యవర్తి ద్వారా వచ్చి తక్కువ ధరకు మూడు ప్లాట్లను తన దగ్గర కొనుగోలు చేశారని, సగం డబ్బులు చెల్లించారని, మిగతా రూపాయలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వారిని ఎన్నోసార్లు తాను వేడుకొన్నానని అయినా వారు మిగతా డబ్బులు చెల్లించకుండా రిజిస్ట్రేషన్ చేసుకోకుండా కాలయాపన చేసి తీరా తన వెంచర్‌పై తనపై లేనిపోని అబద్దాలను అవాస్తవాలను పుట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. 2021లో తనవద్దనుండి ఏడు వేల రూపాయలకు గజం చొప్పున ఉంటే నా మిత్రుడు అని 4,500 రూపాయలకు గజం చొప్పున, 333 గజాలను ఇచ్చానని, అందుకుగాను 7 లక్షల 65 వేల రూపాయలు తనకు చెల్లించారని, మిగతా రూపాయలు చెల్లించి సదరు ప్లాట్ల యొక్క రిజిస్ట్రేషన్‌లను చేసుకోవాలని వారిని ఎన్నో సార్లు కోరడం జరిగిందన్నారు. వాస్తవానికి వారు డబ్బులు చెల్లించకుండా రిజిస్ట్రేషన్ తాను ఏవిధంగా చేయించాలని ఆయన ప్రశ్నించారు. భూమి యజమానులకు తానుకూడా డబ్బులు వడ్డితో సహా చెల్లిస్తున్నానని వాపోయారు. తనకు దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి మిగతా రూపాయలు చెల్లించకుండా ఇప్పుడు వచ్చి వారికి రిజిస్ట్రేషణ్ చేసి ఇస్తలేనని చెప్పేసి, అబాండాలు మోపడం సమంజసం కాదన్నారు. తన వద్దకు కొంతమందిని తీసుకొచ్చి బెదిరింపులకు పాల్పడి డబ్బులను వాపస్ ఇవ్వాలని లేదంటే, అంతు చూస్తామంటు బెదిరింపులకు పాల్పడ్డారని మీడియాతో ఆవేదన వ్యక్తం చేశారు. లేఔట్ వచ్చి సుమారు రెండు సంవత్సరాలు అవుతుందని ఆయన మీడియాతో చెప్పారు. తన వెంచర్‌పై తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

